WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in

PRGI NO TGTEL/25/A2223

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 60 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 8 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506




## ఏఐ ప్రమాణాలకు దిక్సూచిగా తెలంగాణ

- వనరులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నాం
- పరిశ్రమలు స్వచ్ఛమైన ఇంధనాన్నే వాడాలి
- గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్‌లో భట్టి విక్రమార్క
- వ్యవసాయానికి, సామాన్యులకు దక్కాల్సిన నీటితో సాంకేతికత ఎప్పుడూ పోటీ పడకూడదు

హైదరాబాద్

కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా పర్యావ రణ పరిరక్షణ, సామాజిక ప్ర యోజనాలను జోడించి తెలంగాణ ఏఐ ప్రమాణా లకు దిక్సూచిగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్‌ను పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. 'ఏఐ అంటే కేవలం క్లౌడ్ కంప్యూటింగ్, సర్వర్లు మాత్రమే కాదు. దీని వెనుక విద్యుత్, నీరు, భూమి, మానవ వనరుల భాగస్వామ్యం ఉంటుందని ప్రభుత్వం గుర్తించింది. నీరు, విద్యుత్తును హరిస్తూ ఏఐని నిర్మించడం కాకుండా, పునరుత్పాదక ఇంధనం, వనరులను బాధ్యతాయుతంగా నిర్వహి స్తున్నాం' అని భట్టి తెలిపారు. - మిగతా3లో

## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా..

- భారత ప్రధాని ఈవెంట్‌కు రికార్డు స్థాయి ఏర్పాట్లు
- ఈ వారం ఆస్ట్రేలియాలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- మెల్‌బోర్న్‌లో జరగనున్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు
- ఈవెంట్‌కు 30,000 మంది వస్తారని అంచనా వేస్తున్న అధికారులు
- భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు విలువలపై ఆధారపడ్డవని చెప్పిన హైకమిషనర్
- క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారంపై దృష్టి సారించిన ఇరు దేశాలు





## ఒక్క కారు పాడైందని నిరూపించండి

- ఈ20 పెట్రోల్‌పై గడ్కరీ సవాల్
- ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం జరగలేదన్న గడ్కరీ
- విమర్శలను పెయిడ్ ప్రచారంగా అభివర్ణించిన కేంద్ర మంత్రి
- మైలేజీ తగ్గడంపై సోషల్ మీడియాలో వినియోగదారుల ఆందోళన

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులు

- కేసీఆర్ వాదనలో బలం ఉంటే సభకు రావాలని పిలుపునిచ్చిన సీఎం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దామని పిలుపు
- కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదన్న ముఖ్యమంత్రి
- కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారు
- మేడిగడ్డ బ్యారేజ్ నిర్మిస్తే నిలబడదని ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారు



హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో కేసీఆర్ ఆలోచనలు మారాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబమని వ్యాఖ్యానించారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి నిధులు కొల్లగొట్టడానికి కేసీఆర్ స్కీమ్ అని ఆరోపించారు. ప్రజాభవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారని, మేడిగడ్డ బ్యారేజ్ నిర్మిస్తే నిలబడదని ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారని సీఎం వెల్లడించారు. వేమనపల్లి వద్ద బ్యారేజీ నిర్మిస్తే కొంతమేర పర్వాలేదని చెప్పారు. విశ్రాంత ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను కేసీఆర్ పక్కన పెట్టారని సీఎం అన్నారు. కేసీఆర్‌కు కావాల్సిన విధంగా నివేదిక ఇవ్వాలని వ్యాప్కోస్‌కు చెప్పారని తెలిపారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు అంచనాను రూ.81 వేల కోట్లకు పెంచారని వెల్లడించారు. ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు పెరిగిందని కాగ్ నివేదిక ఇచ్చిందని స్పష్టం చేశారు. ప్రాజెక్టు కింద ఆయకట్టు, నీళ్లు సహా ఏదీ పెరగలేదని వెల్లడించారు. డిజైన్, ప్రణాళిక, నాణ్యత పాటించి ఉంటే చర్చించే పరిస్థితి వచ్చేది కాదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తన బ్రెయిన్ చైల్డ్ అని కేసీఆర్ స్పష్టంగా చెప్పారని సీఎం గుర్తుచేశారు. ప్రాజెక్టు చేపట్టిన ఏడాదిలోనే నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని తెలిపారు. మేడిగడ్డ వద్ద సీసీ బ్లాకులను సరిచేయాలని ప్రాజెక్టు ఈఈ రమణారెడ్డి 2020లో లేఖ రాశారని చెప్పారు. - మిగతా3లో

## ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు..



- భారత్‌తో 200 మిలియన్ డాలర్ల డీల్
- ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు విక్రయించేందుకు భారత్ ఒప్పందం
- సుమారు రూ.1900 కోట్లతో డీల్
- ఫిలిప్పీన్స్, వియత్నాం తర్వాత బ్రహ్మోస్ కొన్న మూడో దేశం ఇండోనేషియా
- ఆస్త్రా క్షిపణులు, సాంకేతిక బదిలీపైనా కీలక ఒప్పందాలు
- భారత్, రష్యా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణి అభివృద్ధి



## దేశంలో స్కూల్ డ్రాప్‌అవుట్లు తగ్గుముఖం

- విద్యారంగంలో కీలక పురోగతి- కేంద్రం నివేదిక
- 2025-26లో ప్రాథమిక నుంచి సెకండరీ వరకు డ్రాప్‌అవుట్ రేటు గణనీయంగా తగ్గినట్లు కేంద్ర విద్యాశాఖ నివేదిక
- దాటిన దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02కోట్ల మార్కు
- పాఠశాల విద్య పనితీరు సూచీలో చండీగఢ్ అగ్రస్థానం



## ముఖ్యమంత్రి పర్యటనలను మేము నియంత్రించాలా?

## డిజిటల్ గవర్నెన్స్‌తో సమస్యకు చెక్



- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు
- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు డిజిటలైజ్ చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- సమయానికి జీతాలు ఇవ్వని ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష

హైదరాబాద్

మరింత పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా - మిగతా3లో



## ఎస్ఎస్‌బీకి 'సిటీ గన్'

- ఉగ్రం యూ--51 పేరుతోఅసాల్ట్ రైఫిల్..
- హైదరాబాద్‌కుచెందిన ద్విపా డిఫెన్స్ ఇండియా సంస్థ రూపకల్పన
- వారంలో సశస్త్ర సీమా బల్‌కు 200 ఆయుధాలు

హైదరాబాద్

రాజధాని నగరంలోని జూబ్లీహిల్స్‌కు చెందిన ద్విపా డిఫెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన 'ఉగ్రం యూ–51' అనే అసాల్ట్ రైఫిల్.. సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) నుంచి భారీ ఆర్డర్ దక్కించుకుంది. ఇప్పటికే వివిధ కేంద్ర సాయుధ బలగాలకు వివిధ రకాల తుపాకుల్ని సరఫరా చేసిన ద్విపా సంస్థ ఇప్పుడు ఎస్ఎస్‌బీకి 200 యూ--51లు సరఫరా చేయనుంది. పుణెలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (డీఆర్‌డీఓ) అనుబంధ సంస్థ - మిగతా3లో

# 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై ఐటీడీపీ ట్రోల్స్ దురదృష్టకరం

**తమ్మినేని సీతారాంపై వ్యక్తిత్వ హననాన్ని ముక్తకంఠంతో ఖండించిన వైసీపీ నేతలు**
**ఆమదాలవలసలో వైసీపీ నేతల మీడియా సమావేశం**
**రాజకీయ వికేంద్రీకరణపై చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని మండిపాటు**
**ఉత్తరాంధ్ర అభివృద్ధే తమ్మినేని లక్ష్యమని స్పష్టీకరణ**
**బీసీ, బలహీన వర్గాల గొంతుకపై దుష్ప్రచారం తగదని హెచ్చరిక**



తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

1982లో ప్రజా జీవితంలో అడుగుపెట్టి, ఆముదాలవలస షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్‌గా ప్రారంభమైన రాజకీయ ప్రయాణం నుంచి ప్రభుత్వ విప్‌గా, ఉమ్మడి రాష్ట్రంలో 17 శాఖలను నిర్వహించిన మంత్రిగా, అనంతరం శాసనసభాపతిగా దాదాపు నాలుగున్నర దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించిన మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంపై ఐటీడీపీ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హనన చర్యలను వైసీపీ శ్రేణులు ముక్తకంఠంతో ఖండించాయి. రాజకీయ ప్రత్యర్థిత్వం పేరుతో ఒక సీనియర్ నాయకుడి వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం అప్పట్లో రాజకీయ వికేంద్రీకరణకు అనుకూలంగా వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఇప్పుడు వేరే కోణంలో చూపిస్తూ ట్రోల్స్ చేయడం బాధాకరమని వైసీపీ నాయకులు పేర్కొన్నారు మంగళవారం ఆముదాలవలసల ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన రాజకీయ వికేంద్రీకరణ విధానంలో భాగంగా విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటు జరిగితే వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే తమ్మినేని సీతారాం మాట్లాడారని గుర్తు చేశారు. ఒకే ప్రాంతంలో రాజధాని కేంద్రీకృతమైతే అభివృద్ధి కూడా అదే ప్రాంతానికే పరిమితమవుతుందనే రాజకీయ అవగాహనతో ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారని, దానిని ఇప్పుడు వక్రీకరించి వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటు )దుంపల లక్ష్మణరావు మాట్లాడుతూ

శ్రీకాకుళం జిల్లా చరిత్రలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల వెనుక అప్పటి జిల్లా మంత్రిగా తమ్మినేని సీతారాం చేసిన కృషి ఎంతో ఉందన్నారు. గత నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోల్స్ రాజకీయాలను దిగజార్చేలా ఉన్నాయని విమర్శించారు రాజధాని వికేంద్రీకరణపై సభాపతిగా తన బాధ్యతల్లో భాగంగానే తమ్మినేని మాట్లాడారని, ఆయన మాటలను వక్రీకరించి పెడార్థాలు వెతకడం సమంజసం కాదన్నారు. తమ్మినేని వ్యక్తం చేసిన ప్రతి అభిప్రాయం లోనూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంపై ఐటీడీపీ సోషల్ మీడియాలో జరుగుతున్న వ్యక్తిత్వ హననం అత్యంత బాధాకరమన్నారు.1982లో సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్‌గా ప్రజా జీవితంలోకి వచ్చి, 2024 వరకు సభాపతిగా దాదాపు 45 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిపై ఇలాంటి ప్రచారం చేయడం ఖండనీయమన్నారు. బలహీన, గిరిజన, హరిజన, వెనుకబడిన వర్గాల గొంతుకగా తమ్మినేని నిరంతరం నిలిచారని, ఆయన సేవలను ప్రజలు ఎప్పటికీ మరవలేరని పేర్కొన్నారు.

**మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ**

ఉమ్మడి రాష్ట్రంలో బీసీ వర్గాలకు చెందిన నాయకుడిగా తమ్మినేని సీతారాం ప్రత్యేక రాజకీయ చరిష్మాను సంపాదించుకున్నారన్నారు. ప్రజల మదిలో చిరస్థానాన్ని సంపాదించిన నాయకుడిపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని జిల్లా ప్రజలు గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ,..**

1982 నుంచి ఇప్పటివరకు సుమారు 45 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన బీసీ నాయకుడు, శ్రీకాకుళం జిల్లా ముద్దుబిడ్డ తమ్మినేని సీతారాంపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతున్న ఐటీడీపీ సోషల్ మీడియా భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్‌గా, షాప్ చైర్మన్‌గా, ప్రభుత్వ విప్‌గా, ఉమ్మడి రాష్ట్రంలో 17 శాఖల మంత్రిగా, శాసనసభాపతిగా ఆయన అందించిన సేవలు రాష్ట్ర ప్రజలకు తెలుసని, అలాంటి నాయకుడిపై అడ్డగోలు ప్రచారం తగదన్నారు.రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జాయింట్ కార్యదర్శి బెశీడి గాంధీ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన నాయకుడిగా ప్రజల మధ్య విశేష ఆదరణ పొందిన తమ్మినేని సీతారాంపై జరుగుతున్న కుట్రపూరిత సోషల్ మీడియా ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. విశాఖలో పరిపాలనా రాజధాని ఏర్పడితే వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారని, ఆ వ్యాఖ్యలను వక్రీకరించి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమన్నారు. 45 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడిపై జరుగుతున్న ఈ దుష్ప్రచారానికి ప్రజలే తగిన సమాధానం ఇస్తారని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కింజరాపు సురేష్, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి బడాన కృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ముత్త విజయ్, బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్ణన నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకుడు కోట రమణ, రాష్ట్ర వాలంటీర్ వింగ్ కార్యదర్శి పైడి రాణా ప్రతాప్, మాజీ సర్పంచులు బొడ్డేపల్లి హరి, తమ్మినేని మురళీకృష్ణ, ఉదయ్, వియ్యపు కృష్ణ, అనురాధ, చిలకలపల్లి సురేష్, కంబాపు సూర్యారావు, ఎన్ని రామచంద్రయ్య, గొంటి కృష్ణ, కొత్తకోట ఎంపీటీసీ సురవరపు సింహాచలం, బీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కూన రాజారావు, నాయకులు సురేష్ దొర, బొడ్డేపల్లి నారాయణమూర్తి, వవిలపల్లి గోవిందరావు, బొగ్గు కుమార్, తవిటి రెడ్డి, గురుగుబిల్లి ప్రభాకర్ రావు, పేడాడ అప్పలనాయుడు, ఉప్పినివలస శ్రీను, సనపల తవుడు, తిర్లంగి రామారావు, పకీరు, సింగూరు సూర్యనారాయణ, తేజ, రాంప్రసాద్, గిరి, కొన్న సత్తిబాబు, మున్సిపాలిటీకి చెందిన గొంటి ఈశ్వరరావు, కుసుమంచి శ్యాంప్రసాద్, మెట్ట కృష్ణ, మెట్ట చక్రధర్ రావు, సనపల రామారావు, సనపల రాజు, ముద్దు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షులు గా నరసింహమూర్తి,గౌరవ అధ్యక్షులు గా శ్రీనివాస్ లకు రాష్ట్ర పౌండర్ చే ఘన సన్మానం.

**శ్రీకాకుళం జిల్లాలోఆ్యాపౌజేజీూ -యూనియన్ ' నూతన కమిటీ ఎంపిక..**

తెలుగు జ్యోతి న్యూస్ గుంటూరు :






జూలై 5న గుంటూరు లో జరిగే రాష్ట్ర 'మహా సభ లో శ్రీకాకుళం నుండి సీనియర్ జర్నలిస్ట్ గురుగుబెల్లి వరాహ నరసింహ మూర్తి అలాగే గౌరవ అధ్యక్షులు గా సనపల శ్రీనివాస్ రావు లకు రాష్ట్ర పౌండర్ చల్ల గుండ్ల రామ కృష్ణ చౌదరి ఘనంగా సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యక్షులు గా పాతిన రాంమోహనరావు, ప్రధాన కార్య దర్శి గా దవల శ్రీనివాసరావు, కార్యదర్శి గా జి. గోవిందరాజులు, సహాయ కార్యదర్శి గా.. గురుగుబెల్లి అనిల్, కోశాది కారి గా... తమ్మినేని త్రినాథ రావు లకు రాష్ట్ర పౌండర్ దుస్సాలు వలను కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం ను గుంటూరు లోగల పెన్సనర్ల 'భవనములో చేపట్టారు. మొదటి గా రాష్ట్ర APWJS -అధ్యక్షులు గా సుబ్బారావు కి నూతనము గా. పట్టంగట్టారు. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు అయిన సుబ్బారావు ఆధ్వర్యంలోజరిగింది. ముందుగా రాష్ట్ర వ్యవస్తా పక అధ్యక్షులు చల్ల గుండ్ల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ..యూనియన్లోఉన్న ప్రతీ ఒక్క జర్నలిస్ట్ కీ కనీసము 3సెంట్లు కు తక్కువలేకుండా స్థలం ఇస్తూ పక్కా ఇళ్ళు నిర్మించే లా ప్రభుత్వం తో పోరాటం చేయాలిసి ఉందనీ, అలాగే 50 సఃి"లు దాటిన ప్రతీ ఒక్క జర్నలిస్ట్ కూ కనీసం నెలకు 10వేలు రూపాయలు తగ్గ కకుండా పింఛన్ సదుపాయం కల్పించేలా ప్రభుత్వం తో పోరాటం చేయాలని సమావేశములో పిలుపు నిచ్చారు. జర్నలిస్ట్ హక్కుల కోసం అవసరమైతే ప్రభుత్వం పోరాడుతామని అన్నారు.ఈ యూనియన్ రాష్ట్ర ము లోగల వివిధ జిల్లా లలో ఉన్న సభ్యులు అందరి యొక్క సంక్షేమం కోసము పోరాడు తుందనీ.. వృత్తినే అంకిత భావముతో నమ్ముకొన్న పని చేస్తున్న ఎందరో జర్నలిస్టులు ఘోరం రము గా బలై పోతున్నారనీ తన తీవ్ర మైన ఆ వేదనను సమావేశములో మాట్లాడు తూ వ్యక్తం చేశారు. మా ఆ్యాపౌజేజీూ -యూనియన్ లో ఉన్న ప్రతీ జర్నలిస్టు కూ కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించేంత వర కూ ప్రభుత్వం తో పోరాటం చేస్తా మనీ అసలు ప్రభుత్వాలు జర్నలిస్ట్ లను పట్టించు కోక పోతే? జర్నలిస్ట్ లు పైన ఆదా ర పడ్డ వారి యొక్క కుటుంబాలు ఎలా మను గడను సాగిస్తా రనీ ఈ విషయం లో.. అధికార పార్టీ కీ చెందిన నాయకులు ఆలోచన చేయాలిసిన అవసరం ఎంతైనా ఉందని ఆ యన సమావేశం లో బహిరంగ ముగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నకు రాష్ట్ర నలు మూలలు నుంచి పలువురు జర్నలిస్ట్ లు భారీ ఎ త్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమం నకు ఆ్యాపౌజేజీూ - యూనియన్ కు చెందిన నాయకులు, కాటా రామారావు, బుచ్చిబాబు, మల్లి కార్జున రావు, ఎన్ వి కృష్ణా రెడ్డి, కర్ణాటి కోటేశ్వరరావు, మురళీ, జానీ, కరుణాకర్ మున్నగు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. అలాగే ఈ యూనియన్ కు చెందిన వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లా టీము లకు రాష్ట్ర పౌండర్ చల్ల గుండ్ల 'రామ కృష్ణ చౌదరి ఈ యూనియన్ కు చెందిన రాష్ట్ర నాయకుల చే ఘనము 'సన్మాన ' కార్యక్రమం ను చేపట్టారు.

## ఘనంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు .





తెలుగు జ్యోతి జూలై 07 హైదరాబాద్

ఈరోజు మన ప్రియతమ నాయకుడు పద్మశ్రీ గ్రహితైన మంద కృష్ణ మాదిగ అన్నయ్యగారు పుట్టినరోజు 62వ పుట్టినరోజు సందర్భంగా మహనీయ చౌరస్తాలో అన్న జెండా ఆవిష్కరణ జరిగింది దీనికి దూరపల్లి సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకుడు ఖైరతాబాద్ ఇన్చార్జ్ అయిన జనరల్ సెక్రెటరీ దూరపల్లి సురేష్ మాదిగ గారు దీనికి ముఖ్య అతిథులు అబ్దుల్ గారు దేవరకొండ బస్తికి చెందినవారు వారితోపాటు అనేకమంది బస్తిల నుంచి వచ్చి ఈ జెండా ఎగరడం జరిగింది అందరికీ ధన్యవాదాలు జై మ0దకృష్ణ జై జై మందకృష్ణ జై భీమ్ జై జై భీమ్ జై జీవన్ జై జై జీవన్ లాయర్ అఫ్జల్ దేవరకొండ బస్తికి చెందినవారు జెండా ఎగరడు వేయడం జరిగింది.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన కొండాపూర్ తాసిల్దార్ అశోక్.



తెలుగు జ్యోతి న్యూస్ ఏడు జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలోని తీర్పు మల్కాపూర్ గ్రామాల్లో ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని కొండాపూర్ తాసిల్దార్ అశోక్ మంగళవారం పరిశీలించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. జూలై 24 లోపు ఎన్నిమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటర్ జాబితాలో నమోదు కాకపోవచ్చుని, ప్రతి ఓటరు గడువులోపు (బి ఎల్ ఓ )లకు అందజేయాలని తెలియజేశారు.

## కొండాపూర్ (ఎం ఆర్ ఓ) కార్యాలయంలో హెల్ప్ డిస్కులను తహసీల్దార్ అశోక్ ప్రారంభించారు..





తెలుగు జ్యోతి న్యూస్ జులై 7 సంగారెడ్డి ప్రతినిధి.

కొండాపూర్ మండలం( ఎస్ ఐ ఆర్) హెల్ప్ డిస్కను ప్రారంభించి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం హెల్ప్ డెస్కను తాసిల్దార్ అశోక్ ప్రారంభించారు. ఓటర్ల సందేహాల నిష్పత్తికి( బిఎల్ఓ) (జిపిఓ) పోలింగ్ కేంద్రం లేదా తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారం డి ఎల్ పి ఓ ను సంప్రదించి పారాలను పొందాలని తెలియజేశారు.

## శుక్రవారం నాడు వైసిపి సభ్యులు అందరూ ముఖ్య సమావేశం కి హాజరు కావాలి

**వైసిపి విద్యార్థి విభాగ ప్రెసిడెంట్ "సూర భాను"**

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:



తేది: 10-07-2026 శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు ఆమదాలవలస మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులకు, కార్యవర్గ సభ్యులకు ఆమదాలవలస నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస మండల జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ లు ,విద్యార్థి విభాగం నాయకులు మరియు సభ్యులు అందరూ హాజరు కావాలని కోరుకుంటున్నాను.

# హేత్విక్ హీరో మోటార్ సైకిల్ షోరూం ప్రారంభం





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 7**

నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లో మహేష్ గౌడ్, సాయి వంశీ, ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హేత్విక్ హీరో మోటార్ సైకిల్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలం గౌడ్, శేర్లింగం పల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, నిజాంపేట్ మాజీ ఉప సర్పంచ్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డివిజన్ అధ్యక్షులు కోటపాటి మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందిరా , డివిజన్ సీనియర్ నాయకులు కిరణ్, నాగిరెడ్డి, అశోక్, రమణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి





**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 7**

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేసి, జీవో నంబర్ 641ను ఉపసంహరించుకోవాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. "డంపింగ్ యార్డ్ హటావో -- సిద్ధాపూర్ బచావో" నినాదంతో షాద్‌నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని వినతిపత్రం సమర్పించారు.డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల సిద్ధాపూర్ పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. పర్యావరణ కాలుష్యం పెరగడం, భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం, దుర్వాసన, వ్యాధుల వ్యాప్తి, వ్యవసాయ భూములకు నష్టం వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనాధారం, గ్రామాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ జీవో నంబర్ 641ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, కొత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కొత్తూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, సిద్ధాపూర్ మాజీ ఎంపీటీసీ వడ్డే బాలయ్య, షాద్నగర్ మున్సిపల్ కౌన్సిలర్ నందారం అశోక్ యాదవ్, కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ జె. అనిత శ్రీనివాస్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, మాధవి గోపాల్ గౌడ్, యుగంధర్, జూపల్లి శంకర్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, కొత్తూరు మండల్ టిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు కడాల శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భైర్కాన్‌పల్లి కృష్ణ, దినేష్ సాగర్, శివాచారి, మధుసూదన్ రెడ్డి, రాందాస్ నాయక్, బిచ్య నాయక్, సంతోష్, మహేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు।

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 7**

నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రగతి నగర్ 276 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), బండారు లేఔట్ డివిజన్275వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరగాని వాసు నిజాంపేట్ 273వ డివిజన్ అధ్యక్షుడు కోటపాటి మురళి, ఆధ్వర్యంలో ప్రగతి నగర్, బాచుపల్లి నిజాంపేట్ ప్రాంతలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం రాజశేఖర్ రెడ్డి భగవంతుని ఆశీస్సులతో రాబోవుకాలంలో మరింత ఉన్నతమైన పదవులు సాధించి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలన్నారు.





ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రఫియా బేగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడా శ్రీనివాస్, మద్ది నారాయణరెడ్డి, బిక్కన్ షా, కొలన్ బల్ రెడ్డి, రాజేంద్ర, రాంచందర్ నాయక్, మొహమ్మద్, ఏరోళ్ల విష్ణు, వేణు, సురేందర్, దాసరి మహేష్,శ్రీనివాస్, సయ్యద్ రఫాత్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, సోము, ప్రవీణ్ (లడ్డు) దాసరి మహేష్, తులసి దాస్, రాములు,ఆంజనేయ వర్మ, వీరు గౌడ్ , సాంబశివ రావు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొలన్ రాజశేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# దూరపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ఖైరతాబాద్ జులై 07 ( తెలుగు జ్యోతి ప్రతినిధి)**

ఎమ్మార్పీఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూరపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మహనీయ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దేవరకొండ బస్తికి చెందిన ప్రముఖ న్యాయవాది అఫ్జల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంద కృష్ణ మాదిగకుజన్మదినశు భాకాంక్షలుతెలి యజేశారు. ఈ సందర్భంగా నాయకులు సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమ సేవలను కొనియాడారు. కార్యక్రమం జై భీమ్... జై మంద కృష్ణ... జై భీమ్ జై భీమ్ ,జై భీమ్ నినాదాలతో ఉత్సాహంగా ముగిసింది. ఈ




కార్యక్రరమం బస్తీ వాసులు ఎంఆర్పిఎస్ నాయకులు ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన (డివిఎం సి ) జిల్లా మెంబర్ కాశపాగా ఇ మ్మయ్య.




**తెలుగు జ్యోతి న్యూస్ 7 జూలై సంగారెడ్డి ప్రతినిధి.**

ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందోల్ నియోజకవర్గం ఉమ్మడి పుల్కల్ మండలంలోని చాయ్ చస్క కొండాపూర్ లో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ కాషాపాద ఇమ్మయ్య, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, ఎన్ ప్రవీణ్ కుమార్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు. ఎర్రోళ్ల రమేష్, ఎస్ గణపతి, డప్పు మాణిక్యం, చక్రియాల శ్రీకాంత్, కోర్పోలు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మండల్ లో (ఎం ఆర్ పి ఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ.

**తెలుగు జ్యోతి న్యూస్ 7 జూలై సంగారెడ్డి ప్రతినిధి.**




సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలంలో (ఎం ఆర్ పి ఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానుకుంట ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు తుడుం శీను, మండల అధ్యక్షులు పోతురాజు నవీన్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పోతురాజు పోచయ్య, సీనియర్ నాయకులు జి వెంకటేష్, తుడుం సాయిలు, జి సత్తయ్య, నరేష్ బాబు, బిక్షపతి, శివశంకర్, జి నరసింహ, ఎర్రోళ్ల యాదగిరి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మందకృష్ణ మాదిగ అన్న గారి నాయకత్వం వర్ధిల్లాలి, జై మాదిగ ,జై జై మాదిగ,జై భీమ్ జై , దళితుల ఐక్యత వర్ధిల్లాలి ,అని నినాదాలు చేశారు.

# మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి జన్మదిన సందర్భంగా తిరుమలలో ప్రత్యేక పూజలు



**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జటావత్ లక్ష్మణ్ నాయక్**


షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండల పరిధిలోని తాటిగట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జటావత్ లక్ష్మణ్ నాయక్ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ సందర్భంగా జటావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, ప్రజలతో ఎల్లప్పుడూ ఆత్మీయంగా మమేకమై ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడిగా చౌలపల్లి ప్రతాపరెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని తిరుమల వెంకన్నను ప్రార్థించినట్లు తెలిపారు.షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా చౌలపల్లి ప్రతాపరెడ్డి సేవలను కొనియాడారు. జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు హృదయపూర్వక శుభాకాంక్

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డుపై పోరాటం ఉధృతం చేస్తాం

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై,7

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష మహాధర్నాలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్‌నగర్ డంపింగ్ యార్డును నగర శివార్లకు తరలించే ప్రక్రియ వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. జవహర్‌నగర్‌లో డంపింగ్ యార్డును తొలగించిన అనంతరం అక్కడి విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు అప్పగించి, వాటి ద్వారా లభించే ప్రయోజనాల కోసమే శాద్‌నగర్ నియోజకవర్గంలోని సిద్ధాపూర్‌లో కొత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా ఇదే అంశంపై ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించాలని కోరారు. అఖిలపక్ష నాయకులు,



ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని స్పష్టమైన హామీ తీసుకురావడంతో పాటు, జీవో నెం. 641ను వెంటనే రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి డంపింగ్ యార్డు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే, ఈ ఉద్యమాన్ని మరింత విస్తృత ప్రజా ఉద్యమంగా మార్చి ఉధృతం చేస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# ఉస్మాన్‌నగర్‌లో పేద కుటుంబాల్లో ఆందోళన..

# 40 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లపై సర్వే కలకలం

**ఇప్పటికే రహదారి ఉందంటున్న స్థానికులు.. ఇళ్లను కాపాడాలని అధికారులను వేడుకుంటున్న బాధితులు**

పటాన్‌చెరు/రామచంద్రాపురం, జూలై 6: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

రామచంద్రాపురం మండలం ఉస్మాన్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్--30లో నివసిస్తున్న పేద కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. సుమారు 40 ఏళ్లుగా నివసిస్తున్న తమ ఇళ్లపై సర్వే జరుగుతుందనే సమాచారంతో భయాందోళనకు లోనైన స్థానికులు, తమ నివాసాలకు ఎలాంటి ముప్పు రాకుండా అధికారులు తక్షణమే స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.


స్థానికుల కథనం ప్రకారం, దశాబ్దాల క్రితం పేద కుటుంబాలకు కేటాయించిన ఇళ్లలో ప్రస్తుతం అనేక కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే కొత్త రహదారి ప్రతిపాదనలో భాగంగా కొన్ని ఇళ్లను తొలగించే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే కాలనీ వెనుక భాగంలో సుమారు 100 అడుగుల వెడల్పుతో రహదారి ఉందని, అలాంటప్పుడు మరో కొత్త రహదారి అవసరంపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. తమ ఇళ్లను తొలగించే పరిస్థితి వస్తే కుటుంబాలు నిరాశ్రయులవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఈ విషయమై పటాన్‌చెరు ఎమ్మెల్యే గుడెం మహిపాల్ రెడ్డి హెచ్‌ఎండిఏ కమిషనర్‌కు లేఖ రాసి, స్థానికుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ఇళ్లను రక్షించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ లేఖను సంబంధిత కార్యాలయాలు స్వీకరించినట్లు సమాచారం. సర్వే ప్రక్రియపై స్పష్టత వచ్చే వరకు దానిని నిలిపివేసి, స్థానికులతో చర్చించి పూర్తి స్థాయి పరిశీలన అనంతరం మాత్రమే నిర్ణయం తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. ప్రజలలో నెలకొన్న భయాందోళనను తొలగించేలా అధికారులు వెంటనే స్పందించి అధికారిక ప్రకటన విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

**స్థానికుల విజ్ఞప్తి:**

"మా ఇళ్లకు ఎలాంటి నష్టం జరగదని ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలి. పూర్తి వివరాలు



విషయము : ఆర్.సి.పురం మండలము, ఉస్మాన్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వే నెం. 30 లో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లును కాపాడుట గురించి విన్నపము.

వెల్లడించే వరకు సర్వే ప్రక్రియను నిలిపివేసి, పేద కుటుంబాల ఆందోళనను తొలగించాలి" అని బాధితులు కోరుతున్నారు.

## సంగారెడ్డి పట్టణ ఎస్.కె సాబేర్ (బి ఆర్ ఎస్)మాజీ కౌన్సిలర్



**వారి కుమార్తె జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు.**

తెలుగు జ్యోతి న్యూస్ 7 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణ ఎస్.కె సాబేర్ బి.ఆర్.ఎస్ కౌన్సిలర్ వారి కుమార్తె జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వారి తనయుడు చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ యువ నాయకులు, డాక్టర్ డీ ప్రేమానందం, రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కమిషన్ మాజీ డైరెక్టర్, కాసాలా బుచ్చిరెడ్డి సీ డి సీ మాజీ చైర్మన్, సి కృష్ణమూర్తి యాదవ్ బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎన్ బిక్షపతి ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్, కే శ్రీధర్ రెడ్డి కొండాపూర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు, ఏ దేవేందర్ మల్కాపూర్ పెద్ద చెరువు వాయకట్టు మాజీ చైర్మన్, ఎస్.కె అంజాద్ సంగారెడ్డి పట్టణ బిఆర్ఎస్ సేల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు. వినోద్ నాయక్ శివన్నగూడ సర్పంచ్, పి ప్రతాపరెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతితులు మాజీ ప్రజాప్రతితులు, ముఖ్య నాయకులు, సంగారెడ్డి మైనార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించి, భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేయాలని ఇలాంటి జన్మదిన వేడుకలు సంతోషంగా ఆనందంగా ఎన్నెన్నో జరుపుకోవాలని జరుపుకునే విధంగా దేవుడు మిమ్మల్ని దీవించి ఆచరించాలని కోరినారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

## కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న వాసు వరగాని



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 7

నిజాంపేట సర్కిల్ బండారి లేఔట్ 275వ డివిజన్ రాజీవ్ గృహకల్ప కాలనీలో నిజాంపేట సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాలనీ వాసులు, నయాబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు లేఔట్ 275వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం కొలన్ రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ రఫత్, మహమ్మద్ గౌస్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామడుగు తాహసిల్దార్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు:

**రామడుగు:** ఇటీవల రామడుగు తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించి న దాసరి రాజమల్లు ను యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్‌మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అనుపురం పరుశురాం గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన సమర్థవంతమైన సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి తాసిల్దార్ రాజమల్లు కృషి చేయాలని ఆకాంక్షించారు. మండల ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు కోరారు.దీనికి స్పందించిన తాసిల్దార్ దాసరి రాజమల్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తాసిల్దార్ రాజమల్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల యువ నాయకులు మదం శివ పోచంపల్లి నరేష్ జవ్వాజి అజయ్ పూసల వేణు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అలీ అబ్బాస్ కొత్త పీరుల మహోత్సవం





నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 7

నిజాంపేట సర్కిల్ బాచుపల్లి 274 డివిజన్లో మొహరం పండగ అనంతరం అలీ అబ్బాస్ కొత్త పీరుల మహోత్సవం కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అలీ అబ్బాస్ కొత్త పీర్ల మహోత్సవంలో గ్రామస్తులు పాల్గొన్నారు. డప్పు వాయిద్యాల మధ్య పీర్ల ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, కాసాని సుధాకర్ ముదిరాజ్ ,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సలీం,ఎ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, కొలన్ బాల్ రెడ్డి, కాసాని వెంకటేష్, గంగుల జుట్టు,సయ్యద్ ఫరూక్ అలీ, మహమ్మద్ చాంద్ భాష, సయ్యద్ అక్బర్, మహమ్మద్ అలీ, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 7

నిజాంపేట సర్కిల్ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లోపద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినశీ , ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్రోళ్ల యేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు . ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు, మరియు స్థానిక నాయకుల సమక్షంలో మందకృష్ణ మాదిగ చిత్రపటం ముందు కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్రోళ్ల విష్ణు,గుండు ఖాదరయ్య, చంద్రగిరి సత్యనారాయణ ,ముద్దసాని మహేందర్, సన్నీ విజయ్ కుమార్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, ఉప్పుటూరి ఆదినారాయణ, పూజారి హనుమయ్య, రేపన్ కాశి, రావుల సాయి కృష్ణారెడ్డి, ఇద్దరి తిరుపతి, గంటి సూరిబాబు ప్రజలు పాల్గొన్నారు.

## చేగూర్ 7వ వార్డు సభ్యుడు పబ్బె శేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంటారం మల్లేష్ గౌడ్

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామ 7వ వార్డు సభ్యుడు పబ్బె శేఖర్‌కు జన్మదిన సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న





పబ్బె శేఖర్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రోళ్ల నరసింహ, మరియు రెడ్డమోనీ శేఖర్, పెట్రోల్ బంక్ రమేష్, వడ్ల శ్రీనివాస్ చారి, గారెల జంగయ్య, గారెల గోపాల్, ఆర్ కార్తీక్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గారెల రాజశేఖర్, పకీరయ్య, యాదయ్య, జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




తూర్పు జయరెడ్డి రాష్ట్ర మహిళా నాయకురాలు వారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు

సంగారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ గెస్ట్ హౌస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.

తెలుగు జ్యోతి న్యూస్ 7 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

నా తల్లి తండ్రులు జమాయమ్మ, జగ్గారెడ్డిలో నాకు అదృష్టంతో కూడిన పుట్టుకనిచ్చి ఈరోజుకు 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ 60 ఏళ్లలో ఎన్నో అవమానాలు, సన్మానాలు, అజ్ఞాతవాసాలు, కష్టాలు, సుఖాలు... ఇదే నా జీవితం జగ్గారెడ్డి..నాది బ్రహ్మాండమైన పుట్టుక, అదృష్టంతో కూడిన జన్మను నా తల్లి జమాయమ్మ జగ్గారెడ్డి నాకు ఇచ్చారు అని జగ్గారెడ్డి తెలియజేశారు. ఎవరికి కష్టం వచ్చినా సాయం చేసే గుణం మా నాయన ,మా అమ్మది అదే గుణం నాకు



వచ్చింది. అందుకే మా నాన్న దోస్తులు నా పేరును జగ్గారెడ్డి గా మార్చారు. నేను పుట్టిన రోజే నా కూతురు ,కూచమ్మ) జయరెడ్డి పుట్టింది. జీవితమంటేనే ఆడాలి.. పాడాలి.. ఆస్వాదించాలి.. అనుభవించాలి అన్నారు జగ్గారెడ్డి. ఈరోజు నా నా పుట్టినరోజు అయినా రాజకీయ నాయకుడిగానే మాట్లాడతా. రాజకీయంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున కార్గే, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్



మహేష్ గౌడ్, ఇన్చార్జి మీనాక్షిలు నాయకత్వంలో మిత్రులందరికీ సహకారం ఉంది. పోయిన ప్రభుత్వానికి దీనికి తేడా ఉందా లేదా?. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం. పదేళ్లలో కలెక్టర్కు ప్రజా సమస్యలు చెప్పుకునే పరిస్థితి ఉండేదా. పోలీసులు అనుమతులు ఇచ్చే వాళ్ళ. ఇప్పుడు డైరెక్ట్ గా కలెక్టర్ దగ్గరకు పోతున్నారుగా, పోలీసులు ఆపడం లేదుగా. ఏది ఏమైనాద సంసార మయక సమస్యలు ఉంటాయి.

# పొలాలకు దారులు కావాలని సర్పంచ్‌కు విజ్ఞప్తి చేసిన రైతులు

స్పందించిన కిష్టాపూర్ సర్పంచ్ హిమబిందు శ్రీశైలం

దుష్ప్రచారంతో రైతులపై బురదజల్లే ప్రయత్నంఇరిగేషన్ అధికారుల పరిశీలనలోనూ ఆక్రమణలు లేవని స్పష్టత

రైతులు పొలాలకు దారి తీసుకోవడానికి ప్రభుత్వ చట్టంలోనే హక్కు ఉంది

స్థానిక నాయకులు, గ్రామస్తులు

**మెదక్ తూప్రాన్** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ పరిధిలోని కుంటకట్ట కబ్జాకు గురైందంటూ కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తూ రైతులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కిష్టాపూర్ గ్రామ రైతులు, గ్రామస్తులు ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఇరిగేషన్ శాఖ అధికారులు కుంటకట్టను పరిశీలించి ఎక్కడా ఆక్రమణలు జరగలేదని స్పష్టం చేశారని తెలిపారు. 150 మంది రైతుల అవసరాల కోసమే రహదారి గ్రామ రైతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కుంటకట్ట వెనుక భాగంలో సుమారు 150 మంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ పనుల సమయంలో ట్రాక్టర్లు, కల్టివేటర్లు వెళ్లేం దుకు, మహిళలు నాట్లు వేయడానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రైతులందరూ కలిసి ఒక్కొక్కరు రూ. 3 వేల చొప్పున విరాళంగా సమకూర్చి వ్యవసాయ రహదారి ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ హిమబిందు శ్రీశైలం కు తెలియజేయగా, ఆమె ప్రోత్సాహంతో రహదారి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు."వ్యవసాయదారుల రాకపోకల సౌకర్యం కోసం మాత్రమే రహదారి నిర్మిస్తున్నాం. కుంటకట్ట ఆక్రమణ గానీ, వెంచర్ అభివృద్ధి గానీ ఎక్కడా జరగడం లేదు." ? కిష్టాపూర్ రైతులుమరో రెండు వ్యవసాయ రహదారుల ఏర్పాటుకు చర్యలురైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో రెండు వ్యవసాయ రహదారులు కూడా ఏర్పాటు చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీంతో వ్యవసాయ పనులు మరింత సులభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇరిగేషన్ అధికారుల స్పష్టీకరణకిష్టాపూర్ కుంటకట్ట ఆక్రమణకు గురైందనే సమాచారం అందడంతో సంఘటన స్థలానికి వెళ్లి కుంటకట్టను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఇరిగేషన్ డీఈ కరుణ అధికారులు తెలిపారు. కుంటకట్టకు సంబంధించిన కొలతలు నిర్వహించగా ఎక్కడా ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలో ఆక్రమణలు జరగలేదని స్పష్టం చేశారు.అయితే కుంటకట్ట ఎత్తును పెంచరాదని, తూములు ఉన్న ప్రాంతాల్లో నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా పైపులు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు."కుంటకట్టకు సంబంధించిన కొలతలు పూర్తిగా పరిశీలించాం. ఎక్కడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు లేవు. కుంటకట్ట ఎత్తు పెంచకుండా తూముల వద్ద పైపులు ఏర్పాటు చేయాలని సూచించాం." ? గ్రామస్తులు మాట్లాడుతూరైతుల విజ్ఞప్తివా స్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయవద్దని, రైతుల ప్రయోజనాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను అపార్థం చేసుకోవద్దని గ్రామ రైతులు, గ్రామస్తులు కోరారు. ప్రజలు అసత్య ప్రచారాన్ని నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# 106 కేసుల్లో నిందితుడిగా పేరుగాంచిన అలవాటు దొంగ అరెస్ట్.

**22.5 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ఆభరణాలు, రూ. 25,000 నగదు స్వాధీనం**

**సంగారెడ్డి** జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా సీసీఎస్ పోలీసులు, గుమ్మడిదల పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో 80 పాత కేసులు, 26 కొత్త కేసుల్లో నిందితుడైన అలవాటు హౌస్ బ్రేకింగ్ నిందితుడు కోటపల్లి చంద్రి అలియాస్ శేఖర్ను అరెస్ట్ చేసి, నిందితుడి వద్ద నుంచి 22.5 తులాల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ఆభరణాలు, రూ. 25,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు..! జిల్లాలో వరుసగా చోటుచేసుకుంటున్న ఇంటి దొంగతనాల నేపథ్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా. సీసీఎస్ సంగారెడ్డి, గుమ్మడిదల పోలీసులు సంయుక్త ఆపరేషన్ లో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుడు 2007 సంవత్సరం నుంచి రాత్రివేళల్లో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతూ ఇళ్లలో చొరబడి బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు దొంగిలించి, తెలిసిన వ్యక్తులకు విక్రయించడం లేదా తాకట్టు పెట్టడం ద్వారా అక్రమంగా డబ్బు సంపాదిస్తూ, విలాసవంతమైన జీవితం గడపడం కోసం ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది.నిందితుడిపై హైదరాబాద్, సంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో 80 పాత కేసులు (ఒక పోక్సో కేసు మేడ్చల్ పోలీసు స్టేషన్ పరిదిలో), 26 కొత్త కేసులు నమోదై ఉన్నాయని, ఇప్పటివరకు అతడు 19 సార్లు జ్యుడీషియల్ రిమాండ్‌కు వెళ్లి, పలుమార్లు బెయిల్‌పై



విడుదలయ్యాడని, 25 పైగా కేసుల్లో శిక్షలు కూడా అనుభవించినప్పటికీ, తన నేర ప్రవర్తనలో మార్పు లేకుండా ఇదే తరహా దొంగతనాలకు పాల్పడుతూ వచ్చాడని పేర్కొన్నారు. 2024 లో మేడిపల్లి పోలీసులు అతడిని అరెస్ట్ చేసి చర్లపల్లి సెంట్రల్ జైలుకు పంపగా, సుమారు 14 నెలలు జైలులో ఉన్నాడు. అనంతరం 17.10.2025న బెయిల్‌పై విడుదలైనా మూడు రోజులకే తిరిగి ఇంటి దొంగతనాలు ప్రారంభించాడు.నిందితుడి నేర ప్రవృత్తి : నిందితుడు ముందుగా ఒంటరిగా ఉన్న ఇళ్లు, తాళం వేసి ఉన్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లను గమనించి ఎంపిక చేసుకుంటాడు. ఇంట్లో లైట్, ఫ్యాన్, ఏసీ ఆన్‌లో ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి, ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత వెనుక వైపు నుంచి ప్రవేశిస్తాడు. ఇంటి వెనుక భాగంలో పొదలు లేదా ఖాళీ ప్రదేశం ఉన్న ఇళ్లను లక్ష్యంగా ఎంచుకుని, చోరీ అనంతరం తప్పించుకోవడానికి వెనుక తలుపు తెరిచి ఉంచేవాడు. దొంగతనం చేసిన తర్వాత తెల్లవారుజాము వరకు పొదల్లో దాక్కొని, ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయేవాడు.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

శవాన్ని మహారాష్ట్రలో

పూడ్చిపెట్టినట్లు విచారణలో వెల్లడి

మిస్సింగ్ కేసుగా మొదలైన ఘటన దారుణ హత్యగా వెలుగులోకి

సాంకేతిక ఆధారాలతో అసలు

నిజం బయటపెట్టిన పోలీసులు

తెలుగుజ్యోతి , మియాపూర్:07 జులై :



మియాపూర్‌లో కలకలం రేపిన మ్యాన్ మిస్సింగ్ కేసు చివరకు దారుణ హత్యగా వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం భార్య తన ప్రియుడితో కలిసి భర్తను అత్యంత క్రూరంగా హత్య చేసి, శవాన్ని పక్క రాష్ట్రంలో పూడ్చిపెట్టిన ఘటనను మియాపూర్ పోలీసులు ఛేదించారు.పోలీసుల వివరాల ప్రకారం, గతేడాది నవంబర్ నెలలో తన భర్త కనిపించడం లేదని సదరు మహిళే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మొదట మిస్సింగ్ కేసుగా భావించిన ఈ ఘటనలో, పోలీసులకు అనుమానాస్పద అంశాలు కనిపించడంతో దర్యాప్తును వేగవంతం చేశారు.దర్యాప్తులో భాగంగా నిందితురాలి కాల్ డేటా రికార్డులు (సి డి ఆర్ ), ఘటనాస్థల పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. సాంకేతిక ఆధారాలు స్పష్టంగా బయటపడడంతో పోలీసులు నిందితురాలిని కఠినంగా విచారించగా, ఆమె తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు ఒప్పుకుంది.పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, హత్య అనంతరం అనుమానం రాకుండా ఉండేందుకు మృతదేహాన్ని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి తరలించి అక్కడ పూడ్చిపెట్టారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు వెంటనే మహారాష్ట్రకు వెళ్లి, అక్కడి స్థానిక పోలీసుల సహాయంతో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీశారు.ఈ కేసులో ఇంకా ఎవరైనా సహకరించారా? హత్య ఎలా చేశారు? అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

## మియాపూర్ న్యూ కాలనీ మంగళవారం సంతకు గ్రీన్ సిగ్నల్




ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మార్కెట్ కమిటీ ఘన సన్మానం

తెలుగుజ్యోతి, మియాపూర్ జులై 7:

మియాపూర్ న్యూ కాలనీలో ప్రతి మంగళవారం నిర్వహించే సంతకు గతంలో పలుమార్లు అడ్డంకులు ఎదురైన నేపథ్యంలో, అధికారులతో సమన్వయం చేసి అవసరమైన అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవడంతో ఈ మంగళవారం సంత సజావుగా కొనసాగింది.సంత నిర్వహణను పరిశీలించేందుకు వచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు స్థానిక నాయకుడిని మార్కెట్ కమిటీ సభ్యులు ఆత్మీయంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దళారులు లేదా కబ్జాదారుల ఒత్తిడికి భయపడాల్సిన అవసరం లేదని, నిర్భయంగా సంతను నిర్వహించుకోవచ్చని మార్కెట్ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. అవసరమైతే ఈ స్థలాన్ని మోడల్ మార్కెట్ యార్డ్‌గా అభివృద్ధి చేసేందుకు పార్లమెంట్‌లో ప్రస్తావించి అవసరమైన అనుమతులు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వీధి వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా సంత నిర్వహణకు అధికారిక అనుమతులు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, అలాగే సహకరించిన భారతీయ జనతా పార్టీ నాయకులకు మార్కెట్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.
మార్కెట్ సజావుగా కొనసాగడం పట్ల వ్యాపారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## చింతలవాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం ఘన విజయం

ప్రజల విశేష స్పందన.. భారీగా హాజరైన కాంగ్రెస్ నాయకులు

ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పింపు

**తాండూర్:** తాండూర్ మండలంలోని చింతలవాడలో ఈరోజు నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీ కాశిపాక రాజేష్, బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ కాజా పాషా, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. పెద్దబోయిన శంకర్, వైస్ ప్రెసిడెంట్ మొమిన్ అలీ, బీఎల్ఏ కోఆర్డినేటర్లు ఎండి గౌస్, మేడి శంకర్, బీఎల్ఏ పెద్దబోయిన రవీందర్, అలాగే కాంగ్రెస్ నాయకులు జైన్ సాంబయ్య, పప్పీ, దుర్గం మహేందర్, కోఫ్లీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులు

-మొదటిపేజీ తరువాయి

ఈఈ లేఖ పట్టించుకోకుండా ప్రాజెక్టు సంస్థ మరమ్మతులు చేపట్టలేదన్నారు. గోదావరి వరదకు 2022లో కన్నెపల్లి పంపుహౌస్‌లు మునిగాయని గుర్తుచేశారు.

**మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిది**

ఈ విషయం పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయని సీఎం వెల్లడించారు. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూమిలో పరీక్షలు చేయలేదన్నారు. ఒక బ్యారేజీ నుంచి ఎత్తిపోస్తే మూడు బ్యారేజీలవి వరుసగా ఎత్తాలన్నారు. ఇసుక మేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగిందని వెల్లడించారు. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నారని తెలిపారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిదని ప్రస్తావించారు. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ ఉండదని సీఎం అన్నారు. నీళ్లు అలా వస్తే ఇలా పోతాయన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు.

**కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వమే**

వారం రోజులు ఇస్తే తడాఖా చూపిస్తానని సవాళ్లు విసురుతున్నారని కేసీఆర్ మిడిమిడి జ్ఞానం ఉన్నవారిని పంపితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం ప్రస్తావించారు. ప్రాజెక్టు కూలిందని మహదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వమని గుర్తుచేశారు. నాణ్యత లోపం వల్ల కాళేశ్వరం కూలిందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ జరిగిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్, కేటీఆర్ సహా అధికారులందరినీ కమిషన్ విచారించిందని పేర్కొన్నారు.
నిపుణుల సూచనల మేరకు బ్యారేజీ గేట్లు పైకి ఎత్తి ఉంచామని వెల్లడించారు. గోదావరి నీళ్లు ఆపితే ప్రాజెక్టు నిండి బరువు పడి మరింత కుంగుతుందన్నారు. భూమి కుంగితే



బ్యారేజీ పోతుందని, భద్రాచలం వరకు కొట్టుకుపోతుందిని సీఎం వెల్లడించారు. నిపుణులు ఇచ్చిన సమస్య పరిష్కారం అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

**కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం**

కరవు వస్తే కాళేశ్వరం ప్రజలకు పనికొస్తుందని చెబుతున్నారు. తాటిచెట్టులా పెరిగితే సరిపోదు తలకాయలో గుజ్జు ఉండాలని సీఎం విమర్శించారు. ఎల్‌నినో వల్ల కరవు వస్తే వర్షాలు, వరదలు, తుపానులు లేవన్నారు. ఎల్‌నినో వల్ల వర్షాలు రాకపోతే వరదలు ఎలా వస్తాయి? ఎలా ఒడిసి పట్టాలి? అని సీఎం విమర్శించారు. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబమని వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఆర్థిక మూలాలను దోపిడీ, విధ్వంసం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ముసుగులో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దోపిడీకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శల వర్షం కురిపించారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న కోదండరామ్, ప్రొ.యాదగిరి వంటి వారిని దగ్గరకు రానివ్వలేదన్నారు.

**లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దాం**

కాళేశ్వరం అంశంపై కేసీఆర్ లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దామని సీఎం సవాల్ విసిరారు. కాళేశ్వరంపై వారం కాదు మూడేళ్లు కేసీఆర్‌కే అప్పగిస్తామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ, కాంట్రాక్టర్లను తీసేసి మేజర్ కాంట్రాక్టర్‌గా కేసీఆర్‌కే అప్పగిస్తామన్నారు. హెడ్ కాంట్రాక్టర్‌గా ఎలా పునరుద్ధరిస్తారో కేసీఆర్ చేయాలన్నారు. కేసీఆర్ వాదనలో బలం ఉంటే ఏ తప్పు చేయకపోతే సభకు రావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి సభ పెడతానన్నారు. వారు కోరుకున్నన్ని రోజులు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

**సంయుక్త సమావేశాలు నిర్వహిస్తాం**

కేసీఆర్‌ను ప్రత్యేకంగా మండలికి కూడా అనుమతిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒకేసారి సంయుక్త సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దామన్నారు. నిపుణులు, అడ్వకేట్ జనరల్‌ను సభకు పిలిచి జాయింట్ సెషన్ నిర్వహిద్దామని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదన్నారు. తెలంగాణ ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదని సీఎం అన్నారు.

**నేరగాళ్లను శిక్షించలేకపోతున్నాం**

మూడు బ్యారేజీలు ఉపయోగపడి ఉంటే రాత్రింబవళ్లు ఉండి పూర్తి చేసేవాళ్లమని సీఎం అన్నారు. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో అసహనంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. నేరగాళ్లను శిక్షించలేకపోతున్నామని ప్రస్తావించారు. ప్రాజెక్టును వినియోగంలోకి తేలేకపోతున్నామనే బాధ ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు ఉరి తీయాలని కోరుకుంటుంటే నిబంధనలు అడ్డు వస్తున్నాయన్నారు. తప్పిదాలను సరిదిద్దుకునేందుకే నిపుణుల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. సరిదిద్దడం మరో పెద్ద తప్పుగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని వెల్లడించారు.

## డిజిటల్ గవర్నెన్స్‌తో సమస్యకు చెక్



-మొదటిపేజీ తరువాయి

డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని గుర్తించిన సీఎం అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలి**

డిజిటల్ గవర్నెన్స్‌తో సమస్యకు చెక్ పెట్టాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలన్న సీఎం అందుకోసం వివిధ విభాగాల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిటలైజ్ చేయాలని సీఎం తెలిపారు. నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమీక్షలో ఎంపీ నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, శేషాద్రి, శాంతి కుమారి, సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ ఏం పనిచేస్తోంది?

**హైదరాబాద్:** ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకోకుండా రెవెన్యూ శాఖ ఏం చేస్తోందని హైకోర్టు ప్రశ్నించింది. అధికారుల అలసత్వం కారణంగా పెరిగిపోతున్న పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. భూ సంబంధిత దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడంతో ప్రజలు పెద్దఎత్తున హైకోర్టును ఆశ్రయించాల్సి వస్తోందని అభిప్రాయపడింది. అధికారులు తమ విధులను నిర్ణీత గడువులో నిర్వర్తిస్తే ఇటువంటి వ్యాజ్యాలు కోర్టుకు రావాల్సిన అవసరం ఉండదని పేర్కొంది. రెవెన్యూ సేవలకు సంబంధించిన పౌరుల ఫిర్యాదుల పరిష్కారానికి అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ) ఏంటని ప్రశ్నించింది. రోజూ న్యాయస్థానం ముందుకొస్తున్న పిటిషన్లలో దాదాపు ఒకే రకమైన ఫిర్యాదులు ఉంటున్నాయని వ్యాఖ్యానించింది. దరఖాస్తులు చేసినా ఫీల్డ్ సర్వేలు నిర్వహించకపోవడం, రెవెన్యూ రికార్డుల్లో పేర్ల మారి?పడిలో జాప్యం, రెవెన్యూ ఎంట్రీలను సరిదిద్దకపోవడం, పట్టాదారు పాస్ బుక్‌ల నుంచి సర్వే నంబర్లను తొలగించడం, రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లు లేదా ఇతర కన్వేయన్స్‌ల తర్వాత పట్టాదారు పాస్ బుక్‌ల జారీలో జాప్యం లాంటి సమస్యలు ఉంటున్నాయని పేర్కొంది. ఎస్‌వోపీపై నాలుగు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 4కు వాయిదా వేసింది.

**మీ పని చేయడానికీ కోర్టు ఆదేశాలు...**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఊట్పల్లిలోని ఎకరం భూమిని రెవెన్యూ రికార్డుల్లో తన పేరిట నమోదు చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ హన్మాండ్లు హైకోర్టులో



పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. దరఖాస్తు పెండింగ్‌లోనే ఉందని, సంబంధిత అధికారులను నిర్ణయం తీసుకోవాలని ఆదేశించాలని కోరారు. రెవెన్యూ ఏజీపీ వాదిస్తూ.. దరఖాస్తులపై నిర్ణయాలు తీసుకుంటున్నా పోస్టల్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని పంపడంలో ఆలస్యం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రెవెన్యూ శాఖ పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు కోర్టును ఆశ్రయించాల్సి వస్తుండటంతో, పరిపాలనావ్యవస్థ చేయాల్సిన పనులపై హైకోర్టు ఆదేశాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాజ్యాలతో కోర్టుపై అనవసర భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకునే అవకాశం ఉంటే అనవసరంగా కోర్టులను ఆశ్రయించే పరిస్థితి తగ్గుతుందన్నారు.

## ఏఐ ప్రమాణాలకు దిక్సూచిగా తెలంగాణ




-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులను ఆహ్వా నించడంలో తెలంగాణ దూకుడుగా ఉన్నప్పటికీ, అది పర్యావరణానికి, స్థానిక ప్రజలకు మేలు చేసేలా ఉండాలని అన్నారు.

**కంపెనీలు ఉద్గారాలు తగ్గించాలి**

పరిశ్రమలు స్వచ్ఛమైన ఇంధనాన్ని వాడాలని, రీసైకిల్ చేసిన నీటిని మాత్రమే వినియోగించాలని భట్టి పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కార్బన్ క్రెడిట్స్ గురించి చర్చిస్తున్న సమయంలో, తెలంగాణ 'పీపుల్స్ క్రెడిట్' అనే కొత్త భావన తెరపైకి తెచ్చిందన్నారు. ఏఐ పెట్టుబడులు కేవలం డేటా సెంటర్లకే పరిమితం కాకుండా, స్థానిక ఉపాధిని పెంపొందించడం, గ్రామీణ యువతకు నైపుణ్యాలను అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనివ్వాలని చెప్పారు. పెట్టుబడులు రావాలి, కానీ అవి స్వచ్ఛమైన ఇంధనంతో, పారదర్శకతతో, ప్రజల పట్ల గౌరవంతో రావాలని స్పష్టం చేశారు. కంపెనీలు ఉద్గారాలను తగ్గించడమే కాకుండా, స్థానిక మేధో సంపత్తిని మెరుగుపరిచే బాధ్యత తీసుకోవాలని అన్నారు.

**సాగు నీటితో పోటీ వద్దు**

వ్యవసాయానికి, సామాన్యులకు దక్కాల్సిన నీటితో సాంకేతికత ఎప్పుడూ పోటీ పడకూడదని భట్టి విక్రమార్క నొక్కి చెప్పారు. నీటి వినియోగంలో అత్యంత బాధ్యతాయుతమైన విధానాలను అనుసరించే ఏఐ వ్యవస్థలకే తెలంగాణ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏఐ సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండాలని, భాషా అడ్డంకులను తొలగించి, మహబూబాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు ఉన్న గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. తెలంగాణ అంటే కేవలం డేటా సెంటర్ల కేంద్రం మాత్రమే కాదు. ఆ డేటా సెంటర్లు ఎలా నిర్మించాలో ప్రపంచానికి నేర్పే 'రోల్ మోడల్' అని తెలిపారు.

**తాడిచర్ల-2 గని కేటాయింపుపై భట్టి హర్షం**

సాక్షి, హైదరాబాద్: తాడిచర్ల--2 బొగ్గు గని కేటాయింపు నిర్ణయం పట్ల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డికి రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. తాడిచర్ల --2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కోరుతూ మార్చి 7, 2024న అప్పటి కేంద్ర బొగ్గు, గనుల శాఖను తాను కోరినట్టు తెలిపారు. మంత్రి కిషన్‌రెడ్డికి కూడా తాను ఈ విషయమై విజ్ఞప్తి చేశానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనుమతులు సాధించకుండా మూలనపడిన ఒడిశా నైనీ బొగ్గు బ్లాకు తమ ప్రత్యేక చొరవతో పూర్తి అనుమతులు సాధించామని, అక్కడకు వెళ్లి స్థానికులను ఒప్పించి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించామన్నారు. ఇప్పుడు తాడిచర్ల--2 బ్లాక్‌ను కూడా సాధించామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీలో దేశ ప్రధానిని కలిసి తాడిచర్ల బ్లాక్, ఇతర బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని కోరినట్టు భట్టి గుర్తు చేశారు.

# రకింగ్ కొత్త వ్యాయమం

**హైదరాబాద్ :** ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇటీవల ఫిట్‌నెస్ ప్రపంచంలో 'రకింగ్ ' అనే కొత్త వ్యాయామ విధానం ట్రెండ్ అవుతోంది. సైనికులు ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న ఈ పద్ధతి ఇప్పుడు సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి పాటించడం వల్ల సాధారణ వాకింగ్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. అసలేంటీ రకింగ్? దీనిని ఎలా చేయాలి?రకింగ్ అనేది వీపుపై బరువున్న బ్యాక్‌ప్యాక్ ధరించి నడిచే వ్యాయామం. ఇందులో శరీర సామర్థ్యానికి తగ్గట్టుగా బ్యాగ్‌లో బరువు పెట్టుకుని నిర్ణీత దూరం లేదా సమయం పాటు నడుస్తారు. ఇది కార్డియో వ్యాయామంతో పాటు కండరాలపై కూడా ప్రభావం చూపే ఫుల్ బాడీ వర్కౌట్‌గా పరిగణిస్తారు. సాధారణ వాకింగ్‌లో శరీర బరువును మాత్రమే మోస్తూ నడుస్తాం. కానీ రకింగ్‌లో అదనపు బరువును మోయాల్సి ఉండటంతో కాళ్లు, నడుము, వీపు, భుజాలు, పొత్తికడుపు కండరాలు మరింతగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగించి ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుంది. అందుకే తక్కువ సమయంలోనే మంచి ఫిట్‌నెస్ ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.రకింగ్ వల్ల గుండె వేగం క్రమంగా పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని వల్ల గుండె కండరాలు బలపడటంతో పాటు హృదయ సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ఊపిరితిత్తుల పనితీరు కూడా మెరుగుపడి శరీరంలో ఆక్సిజన్ సరఫరా సమర్థవంతంగా జరుగుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. అదనపు



బరువును మోస్తూ నడవడం వల్ల సాధారణ వాకింగ్‌తో పోలిస్తే ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుదల వేగవంతమై బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. అదే సమయంలో కండరాల బలం కూడా పెరగడం దీని మరో ప్రత్యేకత.మొదటిసారి రకింగ్ చేసే వారు భారీ బరువుతో ప్రారంభించకూడదు. వైద్యులు, ఫిట్‌నెస్ నిపుణుల సూచన ప్రకారం శరీర బరువులో 5 నుంచి 10 శాతం వరకు మాత్రమే బరువు ఉన్న బ్యాగ్‌తో ప్రారంభించడం మంచిది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తి 3 నుంచి 6 కిలోల బరువుతో మొదలు పెట్టవచ్చు. క్రమంగా శరీరం అలవాటు పడిన తర్వాత బరువును కొద్దికొద్దిగా పెంచుకోవచ్చు.రకింగ్ చేసే సమయంలో నాణ్యమైన బ్యాక్‌ప్యాక్‌ను ఉపయోగించాలి. బరువు రెండు భుజాలపై సమానంగా పడేలా బ్యాగ్‌ను సర్దుకోవాలి. నడుస్తున్నప్పుడు శరీరాన్ని నిటారుగా ఉంచి, సరైన భంగిమలో నడవడం అవసరం. మోకాళ్లు, నడుము లేదా వెన్నెముక సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే రకింగ్ ప్రారంభించాలి.ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవాలనుకునే వారు, బరువు తగ్గాలనుకునే వారు, సాధారణ వాకింగ్‌ను మరింత సవాలుగా మార్చుకోవాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపిక. అయితే ప్రారంభంలో తక్కువ బరువుతో, తక్కువ దూరం నడిచి క్రమంగా వ్యాయామ తీవ్రతను పెంచుకుంటేనే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎస్‌ఎస్‌బీకి 'సిటీ గన్'

-మొదటిపేజీ తరువాయి

ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో (ఏఆర్‌డీఈ) కలిసి యూ--51ను డిజైన్ చేసింది. ద్విపా సంస్థ సిద్దిపేట జిల్లాలో 13 ఎకరాల్లో విస్తరించి ఉన్న తన సొంత యూనిట్‌లో రెండేళ్ల నుంచి వీటిని తయారు చేస్తోంది. ఈ సంస్థ తయారు చేసిన ఆయుధాలు సైన్యం, కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు డిమాండింగ్ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి. ఇప్పటికే నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్‌ఎస్‌జీ), ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ), సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)కు ఈ అసాల్ట్ రైఫిల్స్‌ను సరఫరా చేస్తుండగా, మరో వారంలో ఎస్‌ఎస్‌బీకి అందించనుంది. గ్యాస్ ఆపరేటెడ్, రొటేటింగ్ బోల్ట్ వ్యవస్థతో పనిచేసే అసాల్ట్ రైఫిల్ బరువు 4 కిలోల కంటే తక్కువే. అన్ని భౌగోళిక, వాతారణ పరిస్థితుల్లో సమర్థమంతంగా ఇది పని చేస్తుంది. కాగా, యూ--45 అసాల్ట్ రైఫిల్, ఏకే47తో సమానంగా పని చేసే యూ--39 రైఫిల్‌తోపాటు యూ--51 ఆధారిత ఆయుధీకరించిన యాంటీ డ్రోన్ వ్యవస్థనూ ఈ సంస్థ రూపొందించింది.

**ఉగ్రం యూ--51 ప్రత్యేకతలివీ..**

ఇది 7.62 x 51 మి.మీ. క్యాలిబర్ కలిగిన అసాల్ట్ రైఫిల్
ఫైరింగ్ రేంజ్: 600 మీటర్లు, ఎఫెక్టివ్ రేంజ్: 500 మీటర్లు
సామర్థ్యం: నిమిషానికి కనిష్టంగా 600 రౌండ్లు
బరువు: 4 కేజీల కంటే తక్కువ పొడవు: 3.16 అడుగులు
మ్యాగజైన్ సామర్థ్యం: 20 రౌండ్లు ఆపరేషన్: గ్యాస్ ఆపరేటెడ్ రొటేటింగ్ బోల్ట్..
ఫైరింగ్ మోడ్స్: సేఫ్, సింగిల్, ఆటో భద్రత: అప్లైడ్ మెకానికల్ సేఫ్టీ



# సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో ‘రోమాంచకం’.. ఆసక్తికరంగా ఫస్ట్ గ్లింప్స్

‘అర్జున్ రెడ్డి’, ‘యానిమల్’ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఇండియన్ సినిమాను షేక్ చేసిన స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో ఒక సరికొత్త యూత్‌ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ‘రోమాంచకం’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ‘మేమ్ ఫేమస్’ చిత్రంతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న యంగ్ హీరో సుమంత్ ప్రభాస్, ‘8 వసంతాలు’ ఫేమ్ అనంతిక సనిల్ కుమార్ ఈ సినిమాలో లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక గ్లింప్స్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం ఆకట్టుకుంటోంది. ప్రారంభంలో సముద్ర తీరం బ్యాక్‌డ్రాప్‌లో హీరో హీరోయిన్ల మధ్య సాగే బైక్ రైడ్స్, రొమాంటిక్ సీన్స్ ఎంతో ఆహ్లాదకరంగా సాగగా.. అంతా ప్రశాంతంగా సాగుతుందనుకున్న తరుణంలో గ్లింప్స్ ముగింపులో దర్శకుడు ఒక ఊహించని మైండ్ బ్లోయింగ్ ట్విస్ట్ ఇచ్చారు. హీరో హీరోయిన్లు ఇద్దరూ ఒకరినొకరు గట్టిగా చెంపదెబ్బలు కొట్టుకుంటూ ‘ఐ హేట్ యూ’ అని అరుచుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంతవరకు కూల్‌గా సాగిన వాతావరణం, ఒక్కసారిగా ఇంటెన్స్ ఎమోషనల్‌గా మారిపోవడంతో ఈ ప్రేమకథలో సందీప్ రెడ్డి వంగా మార్క్ గట్టిగానే ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఇక వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని సెప్టెంబర్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.

# జైలర్ 2 బిజినెస్‌కు భారీ క్రేజ్.. రిలీజ్‌కు ముందే మలయాళంలో రికార్డు డిమాండ్



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన ‘జైలర్’ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోనూ భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా మలయాళ మార్కెట్‌లో ఈ చిత్రం అనూహ్యమైన వసూళ్లు సాధించి రజినీకాంత్ కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్‌కు సీక్వెల్‌గా రూపొందుతున్న జైలర్ 2 పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన రిలీజ్ డేట్ గ్లింప్స్ సినిమాపై ఉన్న హైప్‌ను మరింత పెంచింది. సోషల్ మీడియాలో ఆ వీడియోకు విశేష స్పందన లభించడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. తాజా సమాచారం ప్రకారం, జైలర్ 2 విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సినిమా థియేట్రికల్ హక్కుల కోసం ఇప్పటికే మలయాళ మార్కెట్‌లో పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేరళలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఈ సినిమా హక్కులను దక్కించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మొదటి భాగం కేరళలో అద్భుతమైన వసూళ్లు సాధించడంతో పాటు, మలయాళ స్టార్ మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో కనిపించడం అక్కడి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. దీంతో రెండో భాగంపై కూడా ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ‘జైలర్’ తొలి భాగంలో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అదే తరహాలో ‘జైలర్ 2’లో కూడా ఆయన పాత్రకు ప్రాధాన్యత ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, రజినీకాంత్‌తో పాటు మోహన్‌లాల్ క్రేజ్ కూడా మలయాళ మార్కెట్‌లో సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ‘జైలర్ 2’ థియేట్రికల్ బిజినెస్ ఊహించిన దానికంటే పెద్ద స్థాయిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణాది మార్కెట్‌లో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఉండటంతో పంపిణీ హక్కుల కోసం తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ బిజినెస్‌కు సంబంధించిన వివరాలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఇది ముందే ఊహించా.. ఓటీటీ నుంచి ‘సత్లుజ్’ బ్యాన్‌పై నటుడు దిల్జీత్ దోసాంజ్ కామెంట్స్



ప్రముఖ నటుడు, సింగర్ దిల్జీత్ దోసాంజ్ ప్రధాన పాత్రలో నటించిన ‘సత్లుజ్’ చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఎలాంటి సెన్సార్ కోతలు లేకుండా జూలై 3న ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5లో గుట్టుచప్పుడు కాకుండా విడుదలైన ఈ చిత్రం, కేవలం రెండు రోజులకే ప్లాట్‌ఫామ్ నుండి అకస్మాత్తుగా తొలగించబడింది. ఈ వివాదాస్పద పరిణామంపై దిల్జీత్ దోసాంజ్ ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో స్పందిస్తూ, ఈ నిషేధం ఎప్పుడో ఒకప్పుడు జరగాల్సిందేనని, తాను దీన్ని ముందే ఊహించానని పేర్కొన్నారు. అయితే సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు తెరిచిన తర్వాత ఈ నిర్ణయం ఉంటుందని భావించానని, కానీ ఆదివారం సాయంత్రమే తీసేస్తారని అనుకోలేదని ఆయన అన్నారు. తాము ఈ సినిమాను కనీసం ప్రమోట్ కూడా చేయకుండా అలాగే విడుదల చేశామని, ఒకవేళ ప్రమోట్ చేసి ఉంటే ఇది రెండు రోజులు కూడా ఓటీటీలో ఉండేది కాదని దిల్జీత్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ తాము ఏం చెప్పాలనుకున్నామో, ఏ విధంగా చెప్పాలనుకున్నామో అది ప్రేక్షకులకు చేరినందుకు తనకు సంతోషంగా ఉందని, ఇది ప్రేక్షకుల సినిమా కాబట్టి ఎలా వీలైతే అలా డౌన్‌లోడ్ చేసుకుని అయినా చూడవచ్చని ఆయన చెప్పుకొచ్చారు. హనీ ట్రెహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, పంజాబ్‌కు చెందిన ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా రూపొందింది. ఆయన 1995లో అపహరణకు గురై, ఆ తర్వాత కనిపించకుండా పోయారు. మొదట ‘పంజాబ్ 95’ అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమా గత మూడేళ్లుగా సెన్సార్ క్లియరెన్స్ కోసం నిలిచిపోయింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ఏకంగా 127 కట్స్ ప్రతిపాదించడంతో, ఆ కోతలతో సినిమాను విడుదల చేయడానికి నిరాకరించిన దర్శకుడు, హీరో నేరుగా ఓటీటీ బాట పట్టారు. భారత్‌లో ఓటీటీ కంటెంట్‌పై థియేట్రికల్ సెన్సార్ పరిమితులు నేరుగా వర్తించకపోవడంతో, మేకర్స్ దీనిని ‘సత్లుజ్’ అనే కొత్త పేరుతో అన్‌కట్‌గా జీ5లో రిలీజ్ చేశారు. అయితే సెక్యూరిటీ కారణాలు, ఐటీ రూల్స్ ఉల్లంఘనలను ఉటంకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు జీ5 ఈ చిత్రాన్ని భారత్‌లో నిలిపివేసింది. ప్రస్తుతం ఈ చిత్రం భారతదేశం వెలుపల ఉన్న జెడ్5 గ్లోబల్‌లో మాత్రమే అందుబాటులో ఉంది.





# నాగార్జున సినిమాలో విలన్‌గా అందాల భామ

టాలీవుడ్‌లో మన్మథుడు అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు కింగ్ నాగార్జున. మొన్నటి వరకు కుర్ర హీరోలు సైతం అసూయ పడేలా ఆన్‌స్క్రీన్‌పై రొమాన్స్ పండించాడు. అయితే ఈ మధ్య ఆయన తన పంథాను మార్చాడు. యాక్షన్ సినిమాలపై ఫోకస్ పెట్టాడు. తన 100వ సినిమా సినిమా పూర్తిగా యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ఉండేలా ప్లాన్ చేసుకున్నాడు.తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు ‘కింగ్ 100’ అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ కూడా పూర్తయింది. లాటరీ నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుందని భోగట్టా. అందుకే ‘లాటరీ కింగ్’ అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఈ చిత్రంలో టబు నటిస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి మరింత అంచనాలు పెరిగాయి. గతంలో వీరిద్దరు కలిసి నటించిన ‘నిన్నే పెళ్లాడుతా’, ‘ఆవిడా మా ఆవిడే’ లాంటి సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ రొమాన్స్‌కి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా ఉంది. 100వ సినిమాలోనూ వీరిద్దరి మధ్య రొమాంటిక్ సీన్స్ ఉంటాయని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే లేటెస్ట్ సమాచారం ఏంటంటే.. ఈ చిత్రంలో నాగార్జునతో టబు ఫైట్ చేయబోతుంది. ఆమె హీరోయిన్‌గా కాకుండా, నెగటివ్ షేడ్స్ ఉన్న అత్యంత పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారట. నాగార్జున, టబుల మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ సినిమాకే హైలెట్‌గా నిలవనున్నాయని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నాగార్జున నిర్మిస్తున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223